
# అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం
- బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి

**గ్లోబ్ న్యూస్,దుబ్బాక ఫిబ్రవరి 02** భారతీయ జనతా పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా నాయకులు బాసంగారి వెంకట్ అన్నారు. సోమవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన 19వ వార్డు అభ్యర్థి కారంపూరి భవాని- ఉదయకర్ ను, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని వారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో లేదన్నారు. ఒకవేళ టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మన ఓటు అభివృద్ధికి నోచుకోకుండా పోతుందని అన్నారు. 19వ వార్డు బిజెపి అభ్యర్థి భవాని విద్యావంతురాలని, విద్యావంతురాలుకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పట్ల మంచి అవగాహన ఉండి వార్డుని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ముందుకు వెళుతుందన్నారు. వార్డు ప్రజలు ఓటుకు నోటు తమ్ముడు పోకుండా మద్యానికి బానిస కాకుండా మంచి నాయకురాల్ని గెలిపించుకున్నట్లయితే 19 వ వార్డు అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు. గత ఎన్నికల్లో దుబ్బాక మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 19 వ వార్డు ఒక్కటి మాత్రమే బిజెపి గెలిచిందని, కానీ నేడు దుబ్బాక మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషిచేసే గొప్ప వ్యక్తి విద్యావంతురాలు కారంపురి భవాని అని వారన్నారు. వార్డు ప్రజలు ఒకసారి ఆలోచించి విద్యావంతురాలు అయిన బిజెపి అభ్యర్థి కారంపూరి భవాని



,కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి దూలం వెంకట్ గౌడ్ , బిజెపి నాయకులు మల్లు గారి రమణారెడ్డి, గవ్వల రమేష్, కారంపూడి బాలరాజ్, పగడాల నరేందర్, అంబటి శివ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరయ్య స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**గ్లోబ్ న్యూస్,దుబ్బాక, ఫిబ్రవరి 02:** దుబ్బాక నియోజకవర్గం స్వగ్రామమైన పోతారం గ్రామంలో కాశీ విశ్వేశ్వరయ్య స్వామి వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, గ్రామ ప్రజల సుఖశాంతులు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ రెడ్డి సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు,ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

బీ-ఫారమ్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**గ్లోబ్ న్యూస్, దుబ్బాక, ఫిబ్రవరి 02** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి,దుబ్బాక నియోజకవర్గ యువజన యూత్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 9వ (ధర్మాజీపేట ) వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుర్ర స్వామికి నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి తో కలిసి బీ-ఫారమ్ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేలా దుబ్బాక ప్రజల ఆశీర్వాదంతో నిబద్ధతతో పనిచేయాలన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధన కోసం అందరం కృషి చేద్దాం..

మేడిపల్లి అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడు బ్యాగరి రాజు..యువతతో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుందాం.. మొయినాబాద్...( గన్నోజి భాస్కర్ చారి రిపోర్టర్ మొయినాబాద్) అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేసుకుందామని మేడిపల్లి అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు బ్యాగరి రాజు ఉపాధ్యక్షులు కామనీ శ్రీకాంత్ లు పేర్కొన్నారు మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా బ్యాగరి రాజు ఉపాధ్యక్షునిగా కామన్ శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని సన్మానించారు అనంతరం రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కొరకు అన్నివేళలా అందరి సహాయ సహకారాలతో కృషి చేసుకుందామని పేర్కొన్నారు ప్రపంచ దేశాలలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతోమంది మహనీయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు అందులో భాగంగా మనందరం ఆయన అడుగుజాడలో నడుస్తూ యువత మేడిపల్లి గ్రామ అభివృద్ధి కోసం అందరం సహకరిస్తూ కృషి చేసుకుందామని



పేర్కొన్నారు యువతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామాభివృద్ధి తో పాటు దేశాభివృద్ధి చెందుతుందని తెలిపారు అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ఆదర్శ యువతగా నిలుస్తామని తెలిపారు కలిసిమెలిసి ఉంటేనే కలదు సుఖం అన్న నినాదంతో ఏ పనైనా అభివృద్ధి కోసం చేస్తున్నప్పుడు దానికి మనందరం సహకరిస్తే ఆ పని ఎంతో చురుకుగా సంతోషంగా సాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు రాజు చీమల మధుకర్ కామని ప్రవీణ్ పుల్కాపురం ఆశీర్వాదం బుల్కాపురం దశరథ్ మాల పవన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## రామక్కపేట రామలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి విరాళాలు



**గ్లోబ్ న్యూస్,దుబ్బాక ఫిబ్రవరి 02** దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి రామలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి స్థానికులు ముందుకు వచ్చారు.అముద సంతోష్, రాగుల శ్రీకాంత్ గౌడ్, దోర్నాల హరిబాబులు తమవంతుగా విరాళాలు అందించారు.ప్రతిష్ఠ మహోత్సవం మరియు ఆలయ నిర్మాణం, అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు, భక్తులు, దాతలు సహకరించాలని రామలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. మీ సహకారంతో ఆలయం వేగంగా పూర్తి అవుతుందని రామక్కపేట శ్రీ సీతారామచంద్రస్వామి కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విధి నిర్వహణలో , వీర మరణం పొందిన మా పద్మశాలి ముద్దుబిడ్డకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న కర్నాటి




**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ ఫిబ్రవరి 2** విధి నిర్వహణలో వీర మరణం పొందిన వీర వనిత నా జాతి బిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ తెలంగాణ బిడ్డ నిజామాబాద్ బిడ్డ నీకు మరణం లేదు నీ యొక్క మరణం తెలంగాణ సమాజానికి తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణం నిన్ను కారుతో తొక్కించి కండ కావురంతో మీ మరణానికి కారకులైన వారిని ఎన్కౌంటర్ చేయాలని నేను డిమాండ్ చేస్తా ఉన్నాను ఎందుకనగా ఎంతో భవిష్యత్తు ఉన్న మీలాంటి యువ ఎక్సైజ్ కానిస్టేబుల్ మరణం మన తెలంగాణ పద్మశాలి సమాజానికి మరియు నేత సమాజానికి చేనేత సమాజానికి మీరు తీరని దుఃఖాన్ని మిగిల్చి పోయినారు ఆ భగవంతుడు మీ ఆత్మ శాంతించాలని కోరుకుంటూ మీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మరియు మీకు మీ కుటుంబానికి కోటి రూపాయల ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఓం శాంతి ఓం శాంతి జై పద్మశాలి జై నేత చేనేత, స్వర్గీయులు మా సౌమ్య గారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు మీరు స్వర్గంలోనే ఉంటారని మీకు మరో జన్మ ఉంటే మీరు మా జాతిలో మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో పుట్టాలని కోరుకుంటూ మరొక్కసారి శ్రద్ధాంజలి నివాళులు మీ కర్నాటి, కేవలం 26 సంవత్సరముల వయసులో ఇంత చిన్న వయసులో మరణించడం బాధాకరం

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో మాయ మర్మం అనే దానిపై చర్చ

నేడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా మాయ మర్మం అనే దానిపై చర్చ కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఎర్రమాద వెంకన్న నేత అధ్యక్షతన జరిగినది, మరియు దీనికి ముఖ్య అతిథిగా పెద్దలు మాజీ ఐఏఎస్ ఇంటలెక్చువల్ ఫోరం చైర్పర్సన్ చిరంజీవి గారు, వీరితోపాటు విషారాధన మహారాజు గారు, వీరితోపాటు బాలగోని బాలరాజ్ గౌడ్, పాల్గొనడం జరిగింది మరియు దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రాష్ట్ర జనాభాలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు 90% ఉన్నారు కాబట్టి మనకు బడ్జెట్లో చాలా అన్యాయం జరుగుతున్నది మరి ఇప్పుడు కూడా బడ్జెట్లో కులాల వారీగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారిగా కేటాయించాలని విశారాధన మహారాజు గారు వారి యొక్క ప్రసంగంలో తెలపడం జరిగింది విషరాదన్ గారు మాట్లాడుతూ చాలా క్లుప్తంగా అందరికీ కూడా అర్థమయ్యే విధంగా సుమారు 40 నిమిషాలు మాట్లాడడం జరిగింది వారు మాట్లాడతా ఉంటే సముద్రం ఒప్పొంగినట్టు అలలు పారినట్టు వారి యొక్క ప్రసంగం చాలా సుదీర్ఘంగా వారి యొక్క ప్రసంగాన్ని అక్కడ ఉన్న సబికులందరూ కూడా చాలా శ్రద్ధగా విన్నారు వారి యొక్క ప్రసంగం ఏరులై సెలయేరులై ఉప్పొంగే నదిలా కొనసాగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను ఈ యొక్క సమావేశంలో నేను కూడా అనగా కర్నాటి మనోహర్ తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్పర్సన్ మరియు నాతో పాటు, ప్రొఫెసర్ మురళీ మనోహర్ గారు, అవ్వరు వేణు, రాపోలు జ్ఞానేశ్వర్, చోళ రాజేష్, భాష బత్తిని రాజేశం, బైరి



శేఖర్, వాసా సతీష్, ఆ ఈ లి వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, దాసోజు లలిత, మరియు ముఖ్య అతిథి చిరంజీవి గారు వారి యొక్క సుదీర్ఘ ప్రసంగంలో చాలా క్లుప్తంగా మన వాటాల కోసం మన హక్కుల కోసం మన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాల కోసం బడ్జెట్లో మన వాటా మనకు అని నినాదంతో ముందుకు సాగాలని వారి యొక్క ప్రసంగంలో అందరికీ అర్థమయ్యేలా వారి యొక్క ప్రసంగం సుధీర్ఘంగా కొనసాగింది అని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను మరియు ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం లో, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి ఎక్కడ జై బిసి జై జై బీసీ

## వీర మరణం పొందిన మా పద్మశాలి ముద్దుబిడ్డకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి




విధి నిర్వహణలో వీర మరణం పొందిన వీర వనిత నా జాతి బిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ తెలంగాణ బిడ్డ నిజామాబాద్ బిడ్డ నీకు మరణం లేదు నీ యొక్క మరణం తెలంగాణ సమాజానికి తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణం నిన్ను కారుతో తొక్కించి కండ కావురంతో మీ మరణానికి కారకులైన వారిని ఎన్కౌంటర్ చేయాలని నేను డిమాండ్ చేస్తా ఉన్నాను ఎందుకనగా ఎంతో భవిష్యత్తు ఉన్న మీలాంటి యువ ఎక్సైజ్ కానిస్టేబుల్ మరణం మన తెలంగాణ పద్మశాలి సమాజానికి మరియు నేత సమాజానికి చేనేత సమాజానికి మీరు తీరని దుఃఖాన్ని మిగిల్చి పోయినారు ఆ భగవంతుడు మీ ఆత్మ శాంతించాలని కోరుకుంటూ మీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మరియు మీకు మీ కుటుంబానికి కోటి రూపాయల ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, ఓం శాంతి ఓం శాంతి జై పద్మశాలి జై నేత చేనేత, స్వర్గీయులు మా సౌమ్య గారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు మీరు స్వర్గంలోనే ఉంటారని మీకు మరో జన్మ ఉంటే మీరు మా జాతిలో మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో పుట్టాలని కోరుకుంటూ మరొక్కసారి శ్రద్ధాంజలి నివాళులు మీ కర్నాటి, కేవలం 26 సంవత్సరముల వయసులో ఇంత చిన్న వయసులో మరణించడం బాధాకరం

## రోజున కర్నాటి మరియు కటికల రెండు కుటుంబాలు తిరుమల లో తలనీలాలు సమర్పించినారు

తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలో నా కొడుకు కర్నాటి చంద్రకాంత్ మరియు నా మనవరాలు కర్నాటి కలస్వి ఇద్దరు కూడా స్వామివారికి తలనీలాలు సమర్పించినారు వారి యొక్క మొక్కులు తీర్చుకున్నారు చాలా సంతోషం ఎందుకనగా కర్నాటి కుటుంబం కటికల కుటుంబం ఈ రెండు కుటుంబాలు తిరుమల లో తలనీలాలు సమర్పించిన సందర్భంగా స్వామివారిని నేను కోరుకునే విషయం ఏమిటంటే రెండు కుటుంబాలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ వీరి ఇద్దరికీ తండ్రిగా ఒక బాధ్యునిగా నా యొక్క ఆశీర్వాదాలు మరియు కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదములు ఉండాలని మరియు నా మనవరాలు కలస్వి మంచి చదువులు చదివి జీవితంలో ఒక ఐఏఎస్ ఒక ఐపీఎస్ కావాలని వారి యొక్క తాతగా నా కొడుకుకు తండ్రిగా మరియు నా కర్నాటి కుటుంబానికి నా యొక్క నలుగురు కూతుళ్లకు నా యొక్క ఏకైక కుమారుడైన కర్నాటి చంద్రకాంత్ కు మీరందరూ కూడా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటూ మరియు నా మనవలు మనవరాళ్లు ఉన్నత చదువులు చదివి ఒక డాక్టర్ గా ఒక ఇంజనీర్ గా ఒక ఐఏఎస్ గా ఒక ఐపీఎస్ గా ఒక శాస్త్రవేత్తగా ఒక పైలట్ గా వివిధ రంగాలలో యావత్తు పద్మశాలి సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటూ మీ అందరిని కన్న తండ్రిగా మీ అందరికీ ఒక బాధ్యునిగా ఆశీర్వదిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా



సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్మన్ మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు, కన్నీళ్లు ఎక్కడో, కష్టాలు ఎక్కడో, కర్నాటి అక్కడ, జై పద్మశాలి, జై నేత, చేనేత, స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను సాధిద్దాం, ముఖ్య గమనిక భగవంతుని ఆశీర్వాదాలతో నా యొక్క సంతానం నలుగురు కూతుళ్లు ఏకైక కుమారుడు అందరు కూడా జీవితంలో ఒక వెలుగు వెలిగి భారత దేశంలోనే మంచి విద్యాబుద్ధులతో మంచి మంచి రంగాలలో పేరు ప్రతిష్టలు పొందాలని కోరుకుంటూ మీ అందరిని కన్నతండ్రిగా కర్నాటి

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన కార్తీక



**గ్లోబ్ న్యూస్ 24/7 ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఫిబ్రవరి 2** మహాత్మా జ్యోతిబా ఫూలే బిసి రెసిడెన్షియల్ గురుకుల, పాలమాకుల పాటశాలలో, 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కార్తీక జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపిక అయింధి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా కామార్పల్లి మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-17 సాఫ్ట్బాల్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా తరపున పాల్గొన్న ఎ .కార్తీక రామచంద్రగూడ గ్రామం మహేశ్వరం మండలము రంగారెడ్డి జిల్లా. ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంధి అని కళాశాల ప్రిన్సిపాల్ జి. అనిత గారు తెలిపారు. ఈ నెల ఫిబ్రవరి 3 నుంచి 8వ తేదీ వరకు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బిలాస్పూర్లో జరగనున్న జాతీయ స్థాయి అండర్-17 సాఫ్ట్ బాల్ పోటీల్లో ఎ. కార్తీక పాల్గొంటుంది. జాతీయ స్థాయికి ఎంపికైన ఎ. కార్తీకను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రావ్య, పీఈటీ నాగమణి కళాశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

